క్లుప్తంగా

మేడేకు తరలిరావాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నాయకులు మేడే కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ... మండలవ్యాప్తంగా మేడేకు పెద్దఎత్తున కార్మికులు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో కుడిక్యాల కనుకయ్య, కోడం వేణు, గంగాధర్, హరిదాసు, అంబదాసు, శంకర్, ప్రకాశ్, జాని, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

బోయినపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని బోయినపల్లి ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో ఆయన ఆదివారం మాట్లాడారు. గ్రామాల్లో దళారులను ధాన్యం విక్రయించి మోసపోవద్దన్నారు. ఇప్పటివరకు ఐకేపీ, ప్యాక్స్ సెంటర్ల ద్వారా మండలంలో పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.

గీత కార్మికుల నివాళి



పదిరలో నివాళి అర్పిస్తున్న గీత కార్మికులు

ఎల్లారెడ్డిపేట: పహల్గాంలో ఉగ్రదాడిని నిరసిస్తూ మండలంలోని పదిర గ్రామంలో గీత కార్మికులు మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆదివారం నివాళి అర్పించారు. ఇక్కడ బాలయ్య, వెంకటేశ్ గౌడ్, చిన్నన్న, రాములు, ఎల్లాగౌడ్, కిషన్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు పాఠశాలల్లోనే చిన్నారులను చేర్పించాలి



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

తంగళ్లపల్లి: బడీడు పిల్లల్ని సర్కారు బడిలోనే చేర్పించాలని తాడూరు జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బూర రవీందర్ అన్నారు. ఆదివారం మండలంలోని పాపయ్యపల్లి, గోపాల్‌రావుపల్లిలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలలో స్మార్ట్ డిజిటల్ బోర్డు, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ వసతులు కల్పిస్తూ ఆటల్లో శిక్షణ ఇస్తున్నామని పిల్లల వివరించా రు. ఉపాధ్యాయులు మనోహర్, భాస్కర్, రవి, రవీందర్, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

రూపాయికే శుద్ధజలం



కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో సామాజిక కార్యకర్త బందెల సదానందం గ్రామస్తులకు శుద్ధజలం అందించాలన్న ఉద్దేశంతో గ్రామ పంచాయితీ వాటర్ ప్లాంట్‌ను అద్దెకు తీసుకున్నాడు. ఒక్క రూపాయికే శుద్ధమైన తాగునీరు అందిస్తున్నాడు. ఆదివారం వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండీ అజీమ్ పాషా, మాజీ సర్పంచ్ కదిరే శ్రీనివాస్, ఉపసర్పంచ్ దొంతరవేని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గూడూరి నరహరి, అవుదూత శ్రీధర్, చీకటి మధుకర్, దప్పుల సంతోష్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ స్తంభాల తొలగింపు



ఇల్లంతకుంట: మండలకేంద్రంలో వివేకానంద చౌరస్తా నుంచి ఎస్సీకాలనీ వరకు నూతనంగా సీసీరోడ్డు నిర్మిస్తున్నారు. సీసీరోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ఆదివారం సెస్ అధికారులు చేపట్టారు. రూ.50 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి ఈజీఎస్ నిధులు మంజూరు కాగా వారంక్రితం పనులు ప్రారంభించారు.

నాటుడెందుకు.. నరుకుడెందుకు ?

• పచ్చని చెట్లపై గొడ్డలి వేటు • విద్యుత్ వైర్లకు తగులుతున్నాయని సిబ్బంది నరికివేత • పట్టించుకోని అధికారులు



ముస్తాబాద్‌లో విద్యుత్ తీగల కింద సిబ్బంది నరికివేసిన చెట్లు



ముస్తాబాద్: పచ్చని చెట్లు గొడ్డలి వేటు పడుతోంది. ముస్తాబాద్ మేజర్ పంచాయతీ ఆవరణలో పదేళ్ల క్రితం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. నేడు ఏపుగా పెరిగి చల్లని నీడనిస్తున్నాయి. పట్టణంలో ఎప్పుడు ఎంతో రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో చెట్లకింద వందలాది మంది సేద తీరుతారు. విద్యుత్ వైర్లకింద ఉన్నాయని సిబ్బంది చెట్లను నరికివేశారు. విద్యుత్ తీగలకింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తే సరిపోయేదని, ఏకంగా చెట్లు తొలగించడం ఏంటని ప్రజలు వాపోతున్నారు. అప్పుడు హరితహారంలో భాగంగా విద్యుత్ తీగలకింద నాటడమెందుకు, ఇప్పుడు నరకడం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు పట్టించుకొని, చెట్ల నరికివేతను ఆపాలని పలువురు కోరుతున్నారు.

వేసవిలో చెట్లు నరకొద్దు



వేసవిలో ఎండలు మండిపోతున్నాయి. ఎంతోమంది మండలకేంద్రానికి నిత్యం వస్తుంటారు. వారంతా చెట్ల కింద సేద దీరుతారు. చెట్లను నరికివేయడంతో పచ్చదనం పోయి, మరింత వేడి పెరుగుతుంది. చెట్లను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

– మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ, ముస్తాబాద్

కొమ్మలు మాత్రమే నరకాలి



ప్రజలందరికీ విద్యుత్ ముఖ్యమే. కానీ చెట్లను పూర్తిగా కాకుండా కొమ్మల వరకు మాత్రమే నరికివేస్తే బాగుండేది. మాజీ సీఎం కేసీఆర్ హరితహారంలో నాటిన మొక్కలతో నేడు అడవిశాతం పెరిగింది. రహదారుల వెంట విచ్చలవిడిగా చెట్లు నరికివేస్తున్నారు.

– బొంపెల్లి సురేందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు



కోనరావుపేట: కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో విద్యుత్ తీగలు ఇంటిపై ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్ని నెలలుగా ఇంటికి ఆనుకొని ఉండగా ఎప్పుడు ప్రమాదం జరుగుతోందోనని భయాందోళన చెందుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని, ప్రమాదం జరగకుండా చూడాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
సెస్‌ఏఈ దివ్య సెల్‌నెంబర్ : 9440814078

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

రజతోత్సవ సభకు తరలిన నాయకులు



సిరిసిల్ల: సుభాష్‌నగర్ నుంచి సభకు తరలుతున్న సెస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, నాయకులు



ముస్తాబాద్ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



వేములవాడ అర్బన్ : తెలంగాణ చౌక్‌లో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న రామతీర్థపు మాధవి



కోనరావుపేట: నిమ్మపల్లి నుంచి బస్సులో వెళ్తున్న నాయకులు



ఎల్లారెడ్డిపేట నుంచి ..



ఇల్లంతకుంట మండలకేంద్రంలో జెండావిష్కరణ

సిరిసిల్ల/సిరిసిల్లటౌన్/వేములవాడఅర్బన్/కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/ముస్తాబాద్/బోయినపల్లి/తంగళ్లపల్లి/వీర్నపల్లి: జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు ఆదివారం తరలివెళ్లాయి. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి బస్సులు, స్కూల్ వ్యాన్లతో బీఆర్ఎస్ శ్రేణులు తరలిపోయాయి. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లోని వార్డులు, అన్ని గ్రామాల్లోనూ గులాబీ జెండాలను ఆవిష్కరించి జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ సభకు వెళ్లారు. సిరిసిల్లలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ఆయా మండలాల్లో పార్టీ ముఖ్య నాయకులు, తరలివెళ్లారు. వేములవాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వెళ్లాయి. కోనరావుపేట మండలంలోని అన్నిగ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు వరంగల్‌సభకు తరలివెళ్లారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాలనుంచి తరలివెళ్లారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని 24 గ్రామాల నుంచి 42 బస్సులు, 10 కార్లలో సుమారు 2200 మంది కార్యకర్తలు సభకు వెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, నాయకులు ఉన్నారు. ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలనుంచి బీఆర్ఎస్ నాయకులు బస్సుల్లో ఇతర వాహనాల్లో వరంగల్ సభకు తరలివెళ్లారు. జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముస్తాబాద్ నుంచి గులాబీ శ్రేణులు ప్రత్యేక బస్సులు, కార్లలో పెద్దఎత్తున సభకు వెళ్లారు. మండల శాఖ అధ్యక్షుడు సురేందర్‌రావు, ఆయా గ్రామాల శాఖ అధ్యక్షులు బీఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. నాయకులు పాల్గొన్నారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద పార్టీ జెండాను మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజన్న ఆలయం మీదుగా తిప్పాపూర్ వరకు నాయకులు కార్యకర్తలు పుర వీధుల గుండా కార్ల ర్యాలీతో తరలివెళ్లారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కందుల కుమార్, సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగు తిరుపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, రామతీర్థపు రాజు తదితరులు ఉన్నారు. బోయినపల్లి మండలంలోని తడగొండ, దేశాయిపల్లి, బోయినపల్లి, వెంకట్రావుపల్లి, వరదవెల్లి, బూర్గుపల్లి తదిత ర గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లారు. ఆయాగ్రామాల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌జెండా ఎగురవేసి, రజతో త్సవ సభకు తరళివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న తదితరులున్నారు. వీర్నపల్లి మండలంలోని అన్నిగ్రామాల నుంచి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవభకు మండల సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, తదితరులు బయలుదేరారు.



బోయినపల్లి: దేశాయిపల్లిలో జెండా ఆవిష్కరణ



వీర్నపల్లిలో..



తంగళ్లపల్లి : జెండా ఎగురవేస్తున్న నాయకులు

'మన్‌కీ బాత్' వీక్షించిన బీజేపీ నాయకులు



వేములవాడరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వేములవాడరూరల్ : ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నాయకులు ఆదివారం వీక్షించారు. వేములవాడ రూరల్ మండల పార్టీ కార్యాలయంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతితో పాటు రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, మండల ఉపాధ్యక్షుడు తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు చెట్టిపల్లి రవికిషోర్, ఆకుల బాబు, మధుకర్ పాల్గొన్నారు.

కోనరావుపేట: బీజేపీ మండలశాఖ మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధి, కశ్మీర్ సంఘటన గురించి ప్రధాని మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలకృష్ణ స్వామి, మండల ఉపాధ్యక్షుడు ఎడ్ల సుధాకర్, అన్న బోయిన అభిషేక్, ప్రవీణ్, అజ్మీర తండా బూత్ అధ్యక్షులు అజ్మీర వినోద్, భుక్యా రెడ్డి తండా బూత్ అధ్యక్షులు లకావత్ దేవేందర్‌ను నియమించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ నాయకులు ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు. రాష్ట్ర నాయకులు అనూష్‌యాదవ్, నాయకులు దుపెన రమేష్, బుర్క వేణు, మిర్యాల్‌కర్ రవి తదితరులు పాల్గొన్నారు.


తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో 121 మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. మండల అధ్యక్షుడు చెన్నమనేని శ్రీధర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, పోకల శ్రీనివాస్, ఆశీర్వాద్, రాజేందర్ ప్రశాంత్, వినయ్, మధు సుదన్, కిషన్, సత్యనారాయణ, తిరుపతి, సురేశ్, నందయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని వివేకానంద చౌరస్తాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మూలమలుపు కావడం, పాఠశాల పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ప్రమాదం పొంచిఉంది. ఏదైనా ప్రమాదం జరగకముందే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇక్కడినుంచి తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

మరమ్మతు చేయండి



ముస్తాబాద్ : పోతుగల్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ ట్యాంక్ మరమ్మతుకు గురైంది. విద్యార్థులతోపాటు ఆ కాలనీ వాసులకు నీటిని అందించేందుకు సోలార్ వాటర్‌ట్యాంక్‌ను నిర్మించారు. కొద్ది నెలలుగా ట్యాంక్‌లోకి నీరు రావడం లేదు. వేసవిలో అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులకు, కాలనీ ప్రజలకు నీటిని అందించాలని అధికారులు స్పందించి సోలార్ ట్యాంక్‌ను బాగు చేయాలని కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కోనరావుపేట : సుద్దాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు



బోయినపల్లి: సమావేశమైన పూర్వవిద్యార్థులు



వీర్నపల్లి మండలకేంద్రంలో..

కోనరావుపేట: మండలంలోని సుద్దాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2004 –05లో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. అనంతరం ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

బోయినపల్లి: బోయినపల్లి హైస్కూల్‌లో 2007–2008 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం హైస్కూల్ పరిసరాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. గతంలో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2005–06లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆదర్శ'లో ప్రవేశపరీక్ష

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన ప్రవేశపరీక్ష ప్రశాంతంగా జరిగింది. 6వ తరగతి ప్రవేశపరీక్షకు 21 మంది విద్యార్థులు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నిర్వహించిన పరీక్షలో ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ ఎగ్జామినర్ గంగాధర్ తెలిపారు.

డీఎస్పీ విచారణ



ఎల్లారెడ్డిపేటలో విచారణ జరుపుతున్న డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్‌కు చెందిన గడ్డి నరేందర్ నిప్పంటించుకొని మృతిచెందగా, మృతుడి తల్లి గడ్డి లక్ష్మి ఫిర్యాదు మేరకు ఓ మహిళపై పోలీసులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం రాచర్లబొప్పాపూర్, ఎల్లారెడ్డిపేటలో విచారణ జరిపారు. రేష్మా తన కుమారుడిని కులం పేరుతో దూషించడంతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు లక్ష్మి తన ఫిర్యాదులో పేర్కొంది. అదే కోణంలో పోలీసులు గ్రామస్తులను క్షేత్రస్థాయిలో విచారించారు. డీఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ ఉన్నారు.

బోరు మోటారు ప్రారంభం



వీర్నపల్లి: మండలంలోని లాల్‌సింగ్ తండా గ్రామపంచాయితీ పరిధిలోని వడ్డెర కాలనీలో బోరు మోటార్‌ను ప్రారంభించినట్లు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పని శివరామకృష్ణ, లాల్‌సింగ్ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య. విఠల్, భూక్య రామ్‌రెడ్డి, గుగులోత్ లింగమూర్తి, భూక్యా రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో ఇద్దరికి గాయాలు

వీర్నపల్లి: ఆంధ్రాకు చెందిన మేస్త్రీ వెంకటేశ్ మనవడు యశ్వంత్‌తో కలిసి అడవిపదిరకు ఉపాధి కోసం వచ్చాడు. ఆదివారం పనినిమిత్తం అడవికి వెళ్లి తిరిగొస్తున్న క్రమంలో తేనేటీగలు దాడిచేశాయి. చికిత్స నిమిత్తం వారిద్దరిని ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికితరలించారు.